# అధ్యాయము 29

# యాజకులను ప్రతిష్ఠించుటకు ఇవ్వబడిన సూచనలు

అధ్యాయము 29లో, యాజకులు పిలువబడిన పనికి/సేవకు ఎలా ప్రతిష్ఠించబడాలో మోషేకు చెప్పబడెను. ప్రతిష్ఠితాచరమునకు అనుసంధానంగా, దహన బలి అర్పించబడాలి (29:1-3). ఇంకా, అహరోను మరియు అతని కుమారులు నీళ్లతో కడుగబడి, యాజక వస్త్రాలు ధరించుకొని మరియు నూనెతో అభిషేకించబడాలి (29:4-9).

ఒక ఎద్దు, రెండు గొఱ్ఱపిల్లల అర్పణలతో కూడిన వేడుకలో యాజకులు నియమింపబడతారు. ఈ జంతువుల రక్తము బలిపీఠము పైన మరియు చుట్టు ప్రోక్షించాలి, యాజకులపై మరియు వారి యాజక వస్త్రాలపై ఉంచాలి (29:10-30). అర్పించిన జంతుమాంసమును యాజకులు భుజించాలి (29:31-34). యేడు దినములు ప్రతిష్ఠించబడాలి (29:35-37).

మోషే కాలం అంతము వరకు ప్రత్యక్ష గుడారము యొద్ద ప్రతిదినము ఉదయమందు మరియు సాయంకాలమందు ఒక గొర్రెపిల్లను అర్పించాలి (29:38-42).

ఆ గుడారపు ప్రతిష్ఠాపనలో దేవుని ఆజ్ఞలను అనుసరించిన ఫలితంగా ఇశ్రాయేలీయుల మధ్య దేవుడు "నివసించును" అని మరియు "ఐగుప్తు దేశములో నుండి వారిని వెలుపలికి రప్పించిన తమ దేవుడైన యెహో వాను నేనే" అని వారు తెలిసికొందురు అనే నిశ్చియమైన మాటలతో ఈ అధ్యాయం (29:43-46).

## యాజకుల వస్త్రములు (29:1-9)

**1వారు నాకు యాజకులగునట్లు వారిని ప్రతిష్ఠించుటకు నీవు వారికి చేయవలసిన కార్యమేదనగా 2ఒక కోడెదూడను కళంకములేని రెండు పొట్టేళ్లను పొంగని రొట్టెను పొంగనిపై నూనెతో కలిసిన భక్ష్యములను పొంగనిపై నూనె పూసిన పలచని అప్పడములను తీసికొనుము. 3గోధుమపిండితో వాటిని చేసి ఒక గంపలో వాటిని పెట్టి, ఆ గంపను ఆ కోడెను ఆ రెండు పొట్టేళ్లను తీసికొనిరావలెను. 4మరియు నీవు అహరోనును అతని కుమారులను ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారము దగ్గరకు తీసికొనివచ్చి నీళ్లతో వారికీ స్నానము చేయించి 5ఆ వస్త్రములను తీసికొని చొక్కాయిని ఏఫోదు నిలువు**

**టంగిని ఏఫోదును పతకమును అహరోనుకు ధరింపజేసి, ఏఫోదు విచిత్రమైన నడికట్టును అతనికి కట్టి [6]అతని తలమీద పాగాను పెట్టి పాగామీద పరిశుద్ధ కిరీటముంచి [7]అభిషేకతైలమును తీసికొని అతని తలమీద పోసి అతని నభిషేకింపవలెను. [8]మరియు నీవు అతని కుమారులను సమీపింపచేసి వారికి చొక్కాయిలను తొడిగింపవలెను. [9]అహరోనుకును అతని కుమారులకును దట్టినికట్టి వారికి కుళ్లాయిలను వేయింపవలెను; నిత్యమైన కట్టడనుబట్టి యాజకత్వము వారికగును. ఆహారోనును అతని కుమారులను ఆలాగున ప్రతిష్ఠింపవలెను.**

**వచనములు 1-3. యాజకుల** పాత్ర ఎంత ముఖ్యమైనదంటే, దేవుడు వారు ఎలాటి వస్త్రములు ధరించాలి మరియు వారు ధరించవలసిన వస్త్రములు ఎలా చేయబడాలి అను విషయంపై వివరణ ఇవ్వడమే కాక, యాజకుల ప్రతిష్ఠిత వేడుకకు సంబంధించిన సూచనసూచనలను కూడా వివరంగా ఇచ్చాడు - ఒక వ్యక్తిని యాజకునిగా చేసి తన పనిని ఆరంభించుటకు అనుమతి ఇచ్చే అధికారిక కార్యక్రమము. ప్రత్యక్ష గుడారము యొక్క ప్రతిష్ఠితముకు మరియు ముగింపుకు సంబంధించి నిర్గమకాండము 40:12-15లో ఈ సూచనలు ఇవ్వబడినవి. అసలు ప్రతిష్ఠిత కార్యమును గూర్చి లేవీయకాండము 8లో వివరించబడింది.

సమర్పణలను ఇచ్చుటతో ప్రధాన యాజకుని ప్రతిష్ఠిత కార్యము ప్రారంభమౌతుందని ఈ సూచనలు సూచిస్తాయి: **ఒక కోడెదూడను, రెండు పొట్టేళ్లను, పొంగని రొట్టెను, పొంగనిపై నూనెతో కలిసిన భక్ష్యములను పొంగనిపై నూనె పూసిన** పలచని **అప్పడములను తీసికొనుము.** గోధుమపిండితో వాటిని చేసి ఒక గంపలో వాటిని పెట్టి తేవాలి. బహుశా, బహుశా ఈ అర్పణలను పూర్తియైన గుడారం యొక్క ఆవరణములో జరుగు కార్యక్రమములో సమర్పించవలసి ఉంది.

ఇవి ఎవరికి అర్పించబడాలి? బహుశా మోషే ద్వారా దేవునికి అర్పించబడాలి. మొదటి ప్రతిష్ఠార్పణలో మోషే అధ్యక్షత వహించాడు (లేవీయ. 8:6); వచనము 1లో **నీవు** అని సంబోధించబడింది దాదాపు మోషే అయ్యుండొచ్చు. మొదటి ప్రతిష్ఠితం తరువాత, అధ్యక్షత వహించుటకు నాయకులు యాజకులు ఉన్నారు. ఈ అర్పణలు ఎప్పుడూ ఎలా అర్పించాలో అధ్యాయములో తరువాత వివరించబడుతుంది.

**వచనము 4.** ప్రతిష్ఠిత కార్యక్రమంలో రెండవ మెట్టు ఏంటంటే యాజకులను తీసుకువచ్చి **నీళ్లతో స్నానము చేయించాలి**, నిస్సందేహంగా నీళ్లు ఉంచబడిన పెద్ద తొట్టెలో (30:18-21).

**వచనములు 5, 6.** మూడవదిగా, ప్రధాన యాజకుని వస్త్రాలతో మోషే **అహరోనుకు** ధరింపజేయాలి. ప్రత్యేకంగా, లోపల మొదలుకొని బయటవరకు వస్త్రములు ధరింపజేయాలి - మొదట, **చొక్కాయి,** తరువాత **నిలువుటంగీ,** తరువాత **పతకముతో** జతచేయబడిన **ఏఫోదు, చివరగా, పరిశుద్ధ కిరీటం** కలిగిన **పాగా** (లేదా బంగారు రేకు, 28:36**).** ఆయన తరువాత వచ్చిన ప్రధాన యాజకులకు కూడా ఈ పద్ధతినే పాటించాలి.

**వచనము 7.** నాలుగవదిగా, ప్రధాన యాజకుడిగా అహరోను, **తలపై పరిశుద్ధతైలమును పోసి అభిషేకించాలి.** తలపై నూనెపోసి ఒక పనికొరకై అభిషేకించడమనేది, పాత నిబంధనలోని ఇతర సందర్భాలలో కూడా జరిగింది.

ఉదాహరణకు, సమూయేలు సౌలును రాజుగా అభిషేకించాడు (1 సమూ. 10:1); తరువాత సౌలును విజయవంతం చేయుటకు ఆయన దావీదును అభిషేకించాడు (1 సమూ. 16:13). అభిషేక తైలమును చేయుట కొరకైన కట్టడలు 30:22-33 వరకు ఇవ్వబడ్డాయి, మరియు దాని తయారీ చేయు కథనము 37:29లో కనిపిస్తుంది.

**వచనములు 8, 9.** అప్పుడు ఇతర యాజకులైన అహరోను కుమారులకు, సాధారణ వస్త్రాలను - వారి చొక్కయిలు ధరింపజేయాలి. తదుపరి, యాజకులందరికి **దట్టీలు కట్టాలి** అవి తమ వస్త్రములను తీసివేయుటకు దట్టిగా ఉపయోగపడుతుంది. చివరగా, అహరోను కుమారులు తమ తలలపై **కుళ్లాయిలను** వేయించాలి.

యాజకులుగా అహరోను కుమారులు అభిషేకించబడిన తరువాత, వారు దానిని **నిత్యమైన కట్టడ** ద్వారా పొందుకుంటారని దేవుడు చెప్పాడు. עוֹלָם (*'olam*) అను హెబ్రీ పదము "నిత్యమైన" అని అనువదించబడింది, ఇది తరచు హెబ్రీ బైబిల్లో కనబడుతూ ఉంటుంది. ఇది పలు భాషాంతరాలలో వివిధ రూపాలలో అన్వయించబడుతుంది అవేవనగా, "ఎల్లప్పుడు" "నిత్య," "పాత," "ప్రాచీన," "ఎప్పటికీ," "నిరంతరం," మరియు "నిత్యమైన." *'Olam* అంటే ఖచ్చితంగా "శాశ్వతంగా" లేదా "సమయం ముగింపు వరకు" అని కాదు అర్థం. ధర్మశాస్త్రం ఉన్నంతవరకు లేవీ గోత్రం కాక ఇతర గోత్రములవారు గాని లేదా అహరోను కుటుంబం కాక ఇతర కుటుంబం ఎవరైనా గాని యాజకునిగా ఉండుటకు వీలులేదు అనేది 9వ వచనములోని విషయమైయున్నది. యాజకత్వంలో మార్పు తప్పనిసరిగా ధర్మశాస్త్రములో ఒక మార్పు అని హెబ్రీ ప్రతిక వాదిస్తుంది. మన ప్రధాన యాజకుడైన యేసుక్రీస్తు, లేవీ గోత్రము కాకుండ యూదా గోత్రంలో పుట్టాడని ఆయన చెప్పాడు. యేసు మెల్కీసెదెకు క్రమంలో తరువాత వచ్చెను, అహరోను క్రమం నుండి కాదు (హెబ్రీ. 7:11-22). నిర్గమకాండములో ఈ వాక్యభాగం, హెబ్రీ పత్రికలోనున్న వాక్యభాగముతో కలసి, యేమని స్పష్టం చేస్తుందంటే, నిర్గమకాండములో "నిరంతరము" లేదా "నిత్యము" అని చెప్పినప్పుడు ఇది మోషే ధర్మశాస్త్రం అమలులో ఉన్న సమయం గూర్చి మాట్లాడుతుందని స్పష్టం చేస్తుంది.

## ప్రతిష్ఠించు కార్యము (29:10-37)

### కోడెను అర్పించుట (29:10-14)

**[10]మరియు నీవు ప్రత్యక్షపు గుడారము నెదుటికి ఆ కోడెను తెప్పింపవలెను ఆహారోనును అతని కుమారులును కోడె తలమీద తమ చేతుల నుంచగా [11]ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారము నొద్ద యెహోవా సన్నిధిని కోడెను వధింపవలెను. [12]ఆ కోడె రక్తములో కొంచెము తీసికొని నీ వ్రేలితో బలిపీఠపు కొమ్ములమీద చమిరి ఆ రక్తశేషమంతయు బలిపీఠపుటడుగున పోయవలెను [13]మరియు ఆంత్రములను కప్పుకొను క్రొవ్వంతటిని కాలేజముమీది వపను రెండు మూత్ర గ్రంథులను వాటిమీది క్రొవ్వును నీవు తీసి బలిపీఠముమీద దహింపవలెను. [14]ఆ కోడె మాంసమును దాని చర్మమును దాని పేడను పాళెమునకు వెలుపల అగ్నితో కాల్చవలెను, అది పాప**

**పరిహారార్థమైన బలి.**

యాజకులు ప్రతిష్ఠించుకొనుటలో ఐదవ మరియు చివరి మెట్టు, ముందుగా ప్రస్తావించబడిన బలుల యొక్క అర్పణ మరియు వినియోగమును కలిగియుండును. ఆ సూచనలు పెద్దగా మరియు వివరముగా వుండును కాని, మొదటి విభాగములో మాట్లాడబడిన మూడు జంతువులలో ప్రతీ ఒక్కటి ఒక్కొక్కదానితో ఉండునట్లు మూడు భాగములుగా విభజింపబడెను.

**వచనము 10.** తీసికొనిరాబడిన మూడు జంతువులలో, “పాప పరిహారార్థమైన బలి”గా (29:14) మొదటిగా **కోడెను** అర్పింపవలెను. **అహరోనును మరియు అతని కుమారులును కోడె తలమీద తమ చేతుల నుంచగా**, వారిని వారు కోడెతో గుర్తించుకొనిరి. ఒక భావనలో, వారు తమ పాపములను మరియు ఆ ప్రజల పాపములను ఆ కోడెకు బదిలీచేసేవారు.

**వచనము 11.** ప్రజల అనుభవించ వలసిన శిక్షను అది పొందుకొనినట్లున్న ఆలోచననుసూచిస్తూ, **ఆ కోడెను** అప్పుడు **వధింపవలెను.** R. Alan Cole, “ఆ జంతువు యొక్క మరణము ప్రతి వ్యక్తి యొక్క మరణమునకు సమానమైనదిగా అంగీకరించుచున్నట్లు స్పష్టముగా దీని అర్థము”[1] అని వ్రాసెను.

| **నిర్గమకాండము 29 & లేవీకాండము 8లో<br>యాజకుల యొక్క ప్రతిష్ఠించు కార్యము**[2]<br><br>మరియు పునరావృత పదము<br>“దేవుడు మోషేకు ఆజ్ఞాపించినట్లుగా”[3] | | |
|---|---|---|
| **నిర్గమకాండము 29**<br>కార్యనిర్వాహణ సూచనలు | | **లేవీకాండము 8**<br>కార్యనిర్వాహణను అమలు చేయుట |
| 29:10-14 | పాప పరిహారార్థబలి కొరకు కోడె | 8:14-17<br>*పదము (8:17)* |
| 29:15-18 | దహనబలి కొరకు పొట్టేలు | 8:18-21<br>*పదము (8:21)* |
| 29:19, 20<br>29:21<br>29:22-28 | ప్రతిష్ఠితమైన పొట్టేలు<br>అల్లాడింపబడు నైవేద్యము<br>అల్లాడింపబడు అర్పణ | 8:22-24<br>8:30<br>8:25-29<br>*పదము (8:29)* |
| 29:29, 30 | అహరోను యొక్క వస్త్రములు అతని తరువాత అతని కుమారులవగును | ___ |
| 29:31-37 | ప్రతిష్ఠితమైన ఆహారమును తినుట | 8:31-36<br>*పదము (8:36)* |

**వచనము 12.** ఇశ్రాయేలీయులు ఆ కోడె యొక్క రక్తము, లేక మరణము నకు క్షమాపణ కోరి ప్రాముఖ్యతనిస్తూ, **ఆ కోడె రక్తములో కొంచెము తీసికొని నీ వ్రేలితో బలి పీఠపు కొమ్ముల మీద** చమిరి ఆ రక్త శేషమంతయు **బలిపీఠపుటడుగున** పోయవలెను.

**వచనములు 13, 14. మరియు ఆంత్రములను కప్పుకొను క్రొవ్వంతటిని కాలేజముమీది పసను రెండు మూత్ర గ్రంథులను** బలిపీఠము మీద దహింపవలెను, కాని మిగిలిన **కోడె . . . పాళెము వెలుపల అగ్నితో కాల్చవలెను.** పాపములు కోడెకు బదిలీ చేయబడినందున కోడె యొక్క మిగిలిన భాగములు కలుషితమైనవి గనుక పాళేము వెలుపల అగ్నతో కాల్చవలెనని వ్యాఖ్యాన కర్తలు సూచించారు. W. H. Gispen "పాళెము వెలుపల" అనేదానిని క్రీస్తు మరణముతో, ఆయన "గవిని వెలుపట శ్రమపొందెను" (హెబ్రీ. 13:11-13) అనే పదముతో పోల్చెను. Gispen అప్పుడు, "వాక్యము యొక్క పరిపూర్ణ భావములో క్రీస్తు మన పాప పరిహారార్థ బలి అయ్యాడు"[4] అని కలిపెను. అహరోను మరియు అతని కుమారులు యాజకులుగా ప్రతిష్ఠించబడక ముందు, వారి కొరకు ప్రాయశ్చిత్తము చేయబడవలెను; వారి పాపములు దూరముగా తొలగింపబడవలెను, కోడె అర్పణ దానిని స్పష్టముగా సూచించును.

## మొదటి పొట్టేలు యొక్క అర్పణ (29:15-18)

**[15]నీవు ఆ పొట్టేళ్లలో ఒకదాని తీసికొనవలెను. అహరోనును అతని కుమారులును ఆ పొట్టేలు తలమీద తమ చేతులుంచగా [16]నీవు ఆ పొట్టేలును వధించి దాని రక్తము తీసి బలిపీఠముచుట్టు దాని ప్రోక్షింపవలెను. [17]అంతట నీవు ఆ పొట్టేలును దాని అవయువములను దేనికి అది విడదీసి దాని ఆంత్రములను దానికాళ్లను కడిగి దాని అవయువములతోను తలతోను చేర్చి [18]బలిపీఠము మీద ఆపొట్టేలంతయు దహింపవలెను; అది యెహోవాకు దహనబలి, యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము.**

**వచనములు 15, 16.** అర్పించబడవలసిన రెండవ జంతువు **ఆ పొట్టేళ్లలో ఒకటి. అహరోనును అతని కుమారులును తమ చేతులను** ఆవధింపబడు జంతువుపై నుంచి మరియు ఆ రక్తము బలిపీఠము నొద్దకు తీసికొనిరాబడి, అక్కడదానిని **బలిపీఠము చుట్టు ప్రోక్షింపవలెను.**

**వచనములు 17, 18.** అప్పుడు ఆ కళేబరమును **విడదీసి** మరియు **కడిగి, పొట్టేలంతయు బలిపీఠము మీద** అర్పింపబడవలెను, **అది యెహోవాకు దహన బలి** మరియు **ఇంపైన సువాసన.** ఇచ్చేవాడు ఏ విధమైన లాభమును పొందకుండా కేవలం యెహోవాను సంతోషపరచుటకు అనే జ్ఞానముతో యెహోవాకు ఇచ్చే బహుమానము - ఆ ఉద్ఘాటన బలిని గూర్చినదైయున్నది.

## రెండవ పొట్టేలు యొక్క అర్పణ (29:19-37)

రెండవ పొట్టేలు యొక్క అర్పణ ఈ ప్రతిష్ఠిత వేడుకలో చాలా కీలకమైన దశ. 28వ

వచనములో ఈ పేడుక ప్రజల యొక్క "సమాధాన బలుల" గూర్చి మాట్లాడబడెను. ఆ పొట్టేలు "ప్రతిష్ఠితమైన పొట్టేలు"గా పిలువబడెను (29:22, 26) ఎందుకనగా దాని రక్తము, ప్రాయశ్చిత్తము కొరకే కాదు, గాని ప్రాధమికంగా అహరోనును అతని కుమారులును యాజకులుగా ప్రతిష్ఠించుట కొరకు వాడబడెను.

పొట్టేలు యొక్క భాగమును అర్పించుట (29:19-28)

**[19]మరియు నీవు రెండవ పొట్టేలును తీసికొనవలెను. అహరోనును అతని కుమారులును ఆ పొట్టేలు తలమీద తమ చేతులుంచగా [20]ఆ పొట్టేలును వధించి దాని రక్తములో కొంచెము తీసి, అహరోను కుడిచెవి కొనమీదను అతని కుమారుల కుడి చెవుల కొనమీదను, వారి కుడిచేతి బొట్టన ప్రేళ్లమీదను, వారి కుడికాలి బొట్టన ప్రేళ్లమీదను చమిరి బలిపీఠము మీద చుట్టు ఆ రక్తమును ప్రోక్షింపవలెను. [21]మరియు నీవు బలిపీఠము మీదనున్న రక్తములోను అభిషేక తైలములోను కొంచెము తీసి అహరోను మీదను, అతని వస్త్రములమీదను, అతనితోనున్న అతని కుమారుల మీదను, అతని కుమారుల వస్త్రముల మీదను ప్రోక్షింపవలెను. అప్పుడు అతడును అతని వస్త్రములును అతనితోనున్న అతని కుమారులును అతని కుమారుల వస్త్రములును ప్రతిష్ఠితములగును. [22]మరియు అది ప్రతిష్ఠితమైన పొట్టేలు గనుక దాని క్రొవ్వును క్రొవ్విన తోకను ఆంత్రములను కప్పుక్రొవ్వును కాలేజము మీది వపను రెండు మూత్ర గ్రంథులను వాటి మీది క్రొవ్వును కుడి జబ్బను [23]ఒక గుండ్రని రొట్టెను నూనెతో వండిన యొక భక్ష్యమును యెహోవా యెదుటనున్న పొంగనివాటిలో పలచని ఒక అప్పడమును నీవు తీసికొని [24]ఆహారోను చేతులలోను అతని కుమారుల చేతులలోను వాటినన్నిటిని ఉంచి, అల్లాడింపబడు నైవేద్యముగా యెహోవా సన్నిధిని వాటిని అల్లాడింపవలెను. [25]తరువాత నీవు వారి చేతులలో నుండి వాటిని తీసికొని యెహోవా సన్నిధిని ఇంపైన సువాసన కలుగునట్లు దహనబలిగా వాటిని బలిపీఠము మీద దహింపవలెను. అది యెహోవాకు హోమము. [26]మరియు అహరోనుకు ప్రతిష్ఠితమైన పొట్టేలునుండి బోరను తీసి అల్లాడింపబడు అర్పణముగా యెహోవా సన్నిధిని దానిని అల్లాడింపవలెను; అది నీవంతగును. [27]ప్రతిష్ఠితమైన ఆ పొట్టేలులో అనగా అహరోనుదియు అతని కుమారులదియునైన దానిలో అల్లాడింపబడిన బోరను ప్రతిష్ఠితమైన జబ్బను ప్రతిష్ఠించవలెను. [28]అది ప్రతిష్ఠార్పణ గనుక నిత్యమైన కట్టడ చొప్పున అది ఇశ్రాయేలీయుల నుండి అహరోనుకును అతని కుమారులకునగును. అది ఇశ్రాయేలీయులు అర్పించు సమాధాన బలులలో నుండి తాము చేసిన ప్రతిష్ఠార్పణగా, అనగా వారు యెహోవాకు చేసిన ప్రతిష్ఠార్పణగా నుండును.**

**వచనములు 19, 20. అహరోనును అతని కుమారులును ఆ పొట్టేలు తలమీద తమ చేతులుంచి** మరియు **వధించినప్పుడు** ముందుగా, ఆ పేడుక ప్రారంభమగును. ఈ సూచనలలో, ఏదేమైనా, విధానము మారును; ఆ పొట్టేలు యొక్క **రక్తము**, మొదటిగా బలిపీఠముపై కాదు, కాని ఆ యాజకుని యొక్క **కుడిచెవి కొనమీదను, కుడిచేతి బొట్టన ప్రేళ్ల మీదను** మరియు **కుడికాలి బొట్టనప్రేళ్ల మీదను చమరవలెను.** ఈ క్రియలు ఆ

వ్యక్తంతయు దేవునికి అర్పించబడుటను సూచించును. అప్పుడు ఆ రక్తము **బలిపీఠము మీద చుట్టు . . . ప్రోక్షింపబడవలెను.**

**వచనము 21.** తరువాత, **అభిషేక తైలముతో** పాటుగా, కొంచెము **రక్తము** ఆ యాజకుల యొక్క **వస్త్రముల** పై **ప్రోక్షింపబడవలెను.**

**వచనములు 22-25.** పొంగని **రొట్టెను** గంప నుండి (29:2, 3) **పొట్టేలు** యొక్క భాగముతో కలిపి, ఒకదహన బలిగా **బలిపీఠముపై** దహింపవలెను.

అభిషేక పేడుకకు సంబంధించి గమనించదగినవి, పాత నిబంధనలో మూడు ప్రధాన రకాల అర్పణలు ప్రస్తావించబడెను: (1) *పాపపరిహారార్ధ బలి.* పాపమునకు ప్రాయశ్చిత్తము చేయుట పాపపరిహారార్ధ బలి యొక్క ప్రాథమిక ఉద్దేశము.[5] (2) *దహన బలి.* దహన బలిలో ఆ జంతువు అంతయు బలిపీఠముపై దహించ బడవలెను. ఈ దహన బలి వెనుక ఆలోచన ఏదనగా అర్పణ చేయుచున్న వ్యక్తి యెహోవాకు తనను తాను పూర్తిగా మరియు ఆ జంతువును ఇచ్చుటతో కలిపి ఆయనకు సమర్పించుకొనుట. (3) *సమాధాన బలి.* సమాధాన బలి "సహవాస బలి"గా కూడా పిలువబడి, మానవునికి దేవునికి మధ్య మరియు మానవునికి మానవునికి మధ్య సమాధానము కోరి పేడుకచేయబడును. దీని ప్రధాన లక్షణము ఆ జంతువులోని భాగము బలిపీఠంపై దహించబడును కాని మిగిలినది ఆరాధికులు భుజించుదురు. "కృతజ్ఞత అర్పణ," మరియు "ప్రతిష్ఠిత అర్పణ" మరియు "స్వేచ్ఛార్పణ" సమాధాన బలుల యొక్క రకములు.[6]

**వచనములు 26-28.** ఈ అధ్యాయములో రెండు ఇతర రకాల బలులు ప్రస్తావించబడెను. **అల్లాడింపబడు అర్పణ** మరియు **అల్లాడింపబడు నైవేద్యము.** "అల్లాడింపబడు అర్పణ" ఒక విధమైన ఆచార క్రియను సూచించును; ఏదైతే అర్పింపబడునో అది మొదటిగా ఒక సూచనగా అల్లాడింపబడి మరియు అప్పుడు బలిపీఠంపై ఉంచబడును. *The New Oxford Annotated Bibile* NRSV లో అనువదింపబడిన వ్యక్తీకరణ "ఎత్తు అర్పణ"గా ("అల్లాడింపబడు అర్పణ"; NASB) "అర్పణను బలిపీఠము దగ్గరకు మరియు దూరముగా కదిలించు క్రియ, దేవుని బహుమానము ఇచ్చుచున్నట్లు మరియు ఒక భాగము వెనుకకు తీసికొనుచున్నట్లు సూచించును."[7]

"అల్లాడించు బలి" యొక్క ఆలోచన ఈ వాక్యము నుండి స్పష్టముగా కనబడును, అది దేవునికి అర్పించబడినది. David P. Wright ప్రకారం, "అల్లాడించు బలి" అనేది"సరియైన అర్ధము 'అర్పణ' లేక 'అర్పించబడిన బహుమానము'" అనే పదమునకు "ఒక తప్పుడు అనువాదం."[8] అతడు కొనసాగిస్తూ,

> [అదే పదము] మంచి - కొరకు అర్పణ [సమాధాన బలి]కు జంతువు జబ్బ వాడెను (లేవీయ. 7:32-34), దశమ భాగము (సంఖ్యా. 18:24-29), మందిర నిర్మాణ ఉపకరణములు (నిర్గమ. 25:2), భూమి (యెహె. 48:8-21), మరియు అనేక ఇతర పవిత్ర అర్పణములు . . . అర్పణ అనేది - ఒక యజమాని నుండి ఒక వస్తువును దేవునికి బదిలీచేయుట . . . అని సూచించును. ఈ ఆచారము మందిరములో చేయబడేడి కాదుగాని దాని ఆవరణము బయట ప్రభావితం చేయు ఒక సులువైన

అర్పణ.[9]

ఇలాంటి అర్పణలతో, పొట్టేలు యొక్క భాగాలు బలిపీఠంపై దహించబడవు - **అహరోనుకు ప్రతిష్ఠితమైన పొట్టేలు నుండి బోరను** మరియు **అల్లాడింపబడిన జబ్బను** - యాజకులకు ఇయ్యబడవలెను.

మిగిలిన పొట్టేలును భుజించుట (29:29-37)

**[29]మరియు అహరోను ప్రతిష్ఠిత వస్త్రములును అతని తువాత అతని కుమారులవాగును; వారు అభిషేకము పొందుటకును ప్రతిష్ఠింపబడుటకును వాటిని ధరించుకొనవలెను. [30]అతని కుమారులలో నెవడు అతనికి ప్రతిగా యాజకుడగునో అతడు పరిశుద్ధస్థలములో సేవచేయుటకు ప్రత్యక్షపు గుడారములోనికి వెళ్లునప్పుడు ఏడు దినములు వాటిని వేసికొనవలెను. [31]మరియు నీవు ప్రతిష్ఠితమైన పొట్టేలును తీసికొని పరిశుద్ధస్థలములో దాని మాంసమును వండవలెను. [32]అహరోనును అతని కుమారులును ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారముదగ్గర ఆ పొట్టేలు మాంసమును గంపలోని రొట్టెలను తినవలెను. [33]వారిని ప్రతిష్ఠచేయుటకును వారిని పరిశుద్ధపరచుటకును వేటివలన ప్రాయశ్చిత్తము చేయబడెనో వాటిని వారు తినవలెను; అవి పరిశుద్ధమైనవి గనుక అన్యుడు వాటిని తినకూడదు. [34]ప్రతిష్ఠితమైన మాంసములోనేమి ఆ రొట్టెలలో నేమి కొంచెమైనను ఉదయమువరకు మిగిలి యుండిన యెడల మిగిలినది అగ్ని చేత దహింపవలెను; అది ప్రతిష్ఠితమైనది గనుక దాని తినవలదు. [35]నేను నీ కాజ్ఞాపించిన వాటన్నిటినిబట్టి నీవు అట్లు అహరోనుకును అతని కుమారులకును చేయవలెను. ఏడు దినములు వారిని ప్రతిష్ఠపరచవలెను. [36]ప్రాయశ్చిత్తము నిమిత్తము నీవు ప్రతిదినమున ఒక కోడెను పాపపరిహారార్థబలిగా అర్పింపవలెను. బలిపీఠము నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటవలన దానికి పాపపరిహారార్థ బలి నర్పించి దాని ప్రతిష్ఠించుటకు దానికి అభిషేకము చేయవలెను. [37]ఏడు దినములు నీవు బలిపీఠము నిమిత్తము ప్రాయశ్చిత్తముచేసి దాని పరిశుద్ధపరచవలెను. ఆ బలిపీఠము అతిపరిశుద్ధముగా ఉండును. ఆ బలిపీఠమునకు తగులునది అంతయు ప్రతిష్ఠితమగును.**

**వచనములు 29, 30.** **యాజకులను** నియమించడానికి ఉపయోగించే బలులను వివరించడమే కాక, ఈ అధ్యాయంలో ఇచ్చిన ఆదేశాలు యాజకులు ధరించు **అహరోను యొక్క పరిశుద్ధ వస్త్రాల** యొక్క ప్రాముఖ్యతను మరియు **ఏడు రోజులపాటు** చేసే ప్రతిష్ఠించు కార్యములు సూచిస్తున్నాయి (29:30-37). ఈ వాక్యము “పరిశుద్ధ వస్త్రములు” చాలా వరకు ప్రధాన యాజక వస్త్రములుగా, **అతని కుమారులు** ధరించవలసిన వస్త్రములుగా వర్ణించును. అహరోను స్థానములోనికి వచ్చిన కుమారుడు, ఎవరైతే తరువాత ప్రధాన యాజకుడుగా మారెనో, అతడు **ప్రత్యక్షపు గుడారములోనికి వెళ్లునప్పుడు** ఈ వస్త్రములను ధరించుకొనవలెను. ప్రతిష్ఠిత కార్యము కొరకు, “ఏడు దినములు” వాటిని ధరించుకొనవలెనని ఈ అవసరతకు అర్థము,

ఎందుకనగా యాజకుల యాజకులను నియమంచుటలో చేసే ఆచారాలు చాలాకాలం వరకు కొనసాగించబడ్డాయి (29:35, 37).

**వచనములు 31-34.** సరియైన వేడుక తర్వాత, **గంపలో** మిగిలిన **రొట్టెతో** పాటుగా, యాజకులచే **ప్రత్యక్షపు గుడారము ద్వారము దగ్గర, పరిశుద్ధ స్థలములో పొట్టేలును వండవలెను.** యాజకులు కానివారు **పరిశుద్ధమైనదానిని భుజించకూడదు.** యాజకులు తినిన తరువాత **ప్రతిష్ఠితమైన మాంసములోనేమి ఆ రొట్టెలలో నేమి కొంచెమైనను మిగిలి యుండిన యెడల అది దహింపవలెను.**

**వచనములు 35-37.** ఏడు రోజుల ఆచారముల కాలములో **ప్రాయశ్చిత్తము కొరకు ఒక కోడెను పాపపరిహారార్థ బలిగా** ప్రతిరోజు అర్పింపబడును, పొట్టేలు యొక్క రక్తమును **బలిపీఠము ప్రాయశ్చిత్తము** కొరకు, అభిషేకించుటకు వాడబడును. రెండు పొట్టేళ్ల అర్పణను తిరిగి చేయటను గూర్చి ఏమి చెప్పబడలేదు; అయితే, ఏడు రోజుల వరకు ఈ మొత్తము ఆచారము పునరావృతం చేయబడునని సాధారణముగా ఊహించబడినది. 29వ అధ్యాయములో అది ప్రస్తావించబడకపోయినప్పటికీ, అభిషేక తైలము [బలిపీఠము]ను **అభిషేకించుటకు దానిని పరిశుద్ధపరచుటకు** ఉపయోగించియుండవచ్చు (40:9, 10 చూడుము). R. Alan Cole, "ఈ ఆచారమంతయు ఏడురోజుల వరకు ప్రతిదినము చేయవలెను, దాని పరిశుద్ధ ప్రాముఖ్యత మరియు సంపూర్ణ భావన కొరకు పునరావృతం చేయవలెను."[10] దాని ఫలితము బలిపీఠము యెహోవా కొరకు పరిశుద్ధపరచబడి మరియు **పరిశుద్ధము**గా లెక్కించబడును. అర్పణ యొక్క పవిత్రపరచు పనిని ఏడు - మార్లు మరలా చేయుట బలిపీఠం పూర్తిగా పవిత్రపరచబడి అందువలన అది దేవుని యొక్క పనిలో వాడబడుటకు వేరుచేయబడుట యొక్క ప్రాముఖ్యతను మరియు అవసరమును వర్ణించును. బలిపీఠం యొక్క పవిత్రత మరియు ప్రతిష్ఠత యొక్క ఫలితము **బలిపీఠమునకు తగులునది అంతయు** - అనగా, ఆ బలిపీఠముపై చేసిన ప్రతి అర్పణ - "పరిశుద్ధ"మగును.

## నిరంతర ప్రతిదిన అర్పణలు (29:38-42)

**38నీవు బలిపీఠముమీద నిత్యమును అర్పింపవలసిన దేమనగా, ఏడాదివిరెండు
గొర్రెపిల్లలును ప్రతిదినము ఉదయమందు ఒక గొర్రెపిల్లను 39సాయంకాలమందు ఒక
గొర్రెపిల్లను అర్పింపవలెను. 40దంచితీసిన ముప్పావు నూనెతో కలిపిన పదియవవంతు
పిండిని పానీయార్పణముగా ముప్పావు ద్రాక్షారసమును మొదటి గొర్రెపిల్లతో
అర్పింపవలెను. సాయంకాలమందు రెండవ గొర్రెపిల్లను అర్పింపవలెను. 41అది
యెహోవాకు ఇంపైన సువాసనగల హోమమగునట్లు ఉదయకాలమందలి అర్పణమును
దాని పానీయార్పణమును అర్పించినట్లు దీని నర్పింపవలెను. 42ఇది యెహోవా సన్నిధిని
సాక్ష్యపు గుడారము యొక్క ద్వారమునొద్ద మీ తరతరములకు నిత్యముగా అర్పించు
దహనబలి. నీతో మాటలాడుటకు నేను అక్కడికి వచ్చి మిమ్మును కలిసికొందును.**

**వచనములు 38, 39. బలిపీఠం** యొక్క ప్రతిష్ఠత గూర్చి చర్చించినప్పుడు, దేవుడు

దానిని క్రమమైన పనిగా మార్చెను. ఈ అధ్యాయంలో వర్ణించినట్లు బలిపీఠం కేవలం అటువంటి ప్రతిష్ఠిత సేవలకే కాకుండా, ప్రతిదినము దానిని ఉపయోగించవలెను. **ప్రతిదినము**, వయస్సు ఉన్నంతకాలము, **బలిపీఠము పై ఏడాదివి రెండు గొర్రెపిల్లలను ఉదయమందు ఒక గొర్రెపిల్లను సాయంకాలమందు ఒక గొర్రెపిల్లను** యాజకులు అర్పింపవలెను.

**వచనములు 40, 41.** ప్రతి **అర్పణలో పిండి, నూనె మరియు ద్రాక్షారసము** ఉండవలెను. ధాన్యాల - అర్పణలు మరియు ద్రాక్షారస అర్పణలు ఒక జంతువుతో పాటుగా ఒక సహాయక సామర్థ్యంలో అర్పించబడవలెనని Cole వివరించెను. "బహుశా ఆ ఆలోచన దేవునికి ఒక సంపూర్ణ దహన - బలిలో ఖచ్చితముగా ఒక సాధారణ గృహ భోజనం యొక్క ప్రతి మూలకమును కలుపవలెను (మాంసము, రొట్టె, ద్రాక్షారసము)."[11]

**వచనము 42.** ఈ **అర్పణలు సాక్ష్యపు గుడారము యొక్క ద్వారమునొద్ద** బలిపీఠముపై దహింపవలెను. వచనములు 42 మరియు 44లోని పరిభాష "సాక్ష్యపు గుడారము" మందిరమును సూచించును, అదేవిధముగా 33:7లో ఉన్న "సాక్ష్యపు గుడారము" "పాళెము వెలుపల" ఏర్పాటు చేసిన మరియొక గుడారము. అర్పణలు **యెహోవా సన్నిధిని**, అనగా, ఆయనకు మరియు ఆయన సన్నిధిలో అర్పింపవలెను. గుడారము యెహోవా ఆయన ప్రజలను **కలిసికొని** మరియు వారితో **మాటలాడు** స్థలము. యెహోవా అక్కడ, కనీసం అరణ్య దశ అంతయు, ఇశ్రాయేలుకు తన చిత్తమును ప్రదర్శించుట కొనసాగించెను.

## ప్రతిష్ఠిత యొక్క ఫలితములు: దేవుని యొక్క సన్నిధి (29:43-46)

**43అక్కడికి వచ్చి ఇశ్రాయేలీయులను కలిసికొందును; అది నా మహిమవలన పరిశుద్ధపరచబడును. 44నేను సాక్ష్యపు గుడారమును బలిపీఠమును పరిశుద్ధపరచెదను. 45నేను ఇశ్రాయేలీయుల మధ్య నివసించి వారికి దేవుడనై యుందును. 46కావున నేను వారి మధ్య నివసించునట్లు ఐగుప్తు దేశములో నుండివారిని వెలుపలికి రప్పించిన తమ దేవుడైన యెహోవాను నేనే అని వారు తెలిసికొందురు. నేను వారి దేవుడనైన యెహోవాను.**

**వచనములు 43-45.** యాజకులు మరియు బలిపీఠం యొక్క ప్రతిష్ఠత గుడారమును నిర్మించబడిన ఉద్దేశమును సాధించునట్లు చేయును: దేవుని యొక్క సన్నిధి. గుడారము సూచనల ప్రారంభములో, దేవుడు ఇశ్రాయేలీయులతో "నేను వారిలో నివసించునట్లు వారు నాకు పరిశుద్ధస్థలమును నిర్మింపవలెను" (25:8) అని చెప్పెను. 29వ అధ్యాయములో, గుడారము నిర్మించుటకు సూచనలు ఇచ్చిన తరువాత, యాజకుల వస్త్రములు, మరియు యాజకుల ప్రతిష్ఠ, దేవుడు **ఇశ్రాయేలీయులను కలిసికొందును**, గుడారము తన **మహిమ** వలన **పరిశుద్ధపరచబడును**, మరియు ఆయన **వారి మధ్య నివసించి వారికి దేవుడనైయుందును** అని చెప్పెను. నిర్గమకాండము ఆఖరి అధ్యాయంలో, గుడారము పూర్తి చేయబడి మరియు ఏర్పాటు చేయబడినప్పుడు, "మేఘము ప్రత్యక్షపు

గుడారమును కమ్మెను" (40:34).

అందువలన 29వ అధ్యాయంలో దేవుడు తన సన్నిధిని గుడారము పూర్తియైనప్పుడు కనపరచి, గతములో వారిని దీవించిన దేవుడు మరియు ఆయన వాగ్దానములను నెరవేర్చు సామర్థ్యం గలిగి, వారితో వుండుననే, నమ్మకము ఆయన ప్రజలు కలిగియుందురని ఇశ్రాయేలుకు చెప్పబడెను.

**వచనము 46. ఐగుప్తు దేశములో నుండి వెలుపలికి రప్పించిన దేవుడైన యెహోవాను** నేనే అని ఇశ్రాయేలు ఖచ్చితముగా **తెలిసికొందురు**. బహుశా, ఇశ్రాయేలీయులు వారి దేవుడైన యావే వారిని విడిపించెనని తెలిసికొనుట కొరకు అని ఎక్కువ అర్థము కాదు, గాని వారిని విడిపించిన దేవుడైన యావే గూర్చి ఎక్కువ తెలిసికొనవలెనని అర్థము. వారు మరింతగా ఆయన శక్తిని, కృపను, పరిశుద్ధతను, మరియు ఆయన నిరంతర మహిమను మరింతగా ప్రభావితం చేయవచ్చు. ఈ అధ్యాయము ఈ వాక్యముతో ముగియును: **నేను వారి దేవుడనైన యెహోవాను.** ఈ చివరి వాక్యము గూర్చి Cole చెప్పెను:

> ఈ భాగము విజయవంతముగా అంతయు కలిపి . . . *నేను వారి దేవుడనైన యెహోవాను* అని పేర్కొనెను. నిర్గమకాండము 20:2లో ఉన్నట్లుగా, దేవునిచే ఆయన ప్రజలపై పలుకబడినది సరియైన కారణము మరియు సమ్మతము, ఏలయనగా అది దేవుని గుణమును ఏర్పరచి, మరియు మనతో ఆయన సంబంధమును, గొప్ప విధముగా తెలియచేయబడెను. ఈ వచనము, అప్పుడు, ముందు వెళ్లిన అంతటికి సంపూర్ణము మరియు కిరీటము.[12]

Umberto Cassuto గమనించెను,

> చివరిగా, ఒక రాజుకు తగినట్లుగా, ఆయన జారీ చేసిన దానికి చివర ఆయన పేరును సంతకము చేసినట్లుగా, అందునుబట్టి అది ధృవీకరించబడి మరియు దానిని జరిగించుటకు పూర్తి బాధ్యతను అంగీకరిస్తూ, *నేను వారి దేవుడనైన యెహోవాను,* గంభీరమైన సూత్రము వచ్చును, ఇది దేవుని మహిమ యొక్క గుడారము గూర్చిన దైవిక సంభాషణ యొక్క ప్రధాన భాగమును ముగించును.[13]

ఈ అధ్యాయము ప్రాథమికముగా గుడారము పూర్తియైన సందర్భముగా యాజకత్వము ప్రతిష్ఠితం చేయబడు కార్యముతో పాటుగా, మోషే యుగము సమాప్తము వరకు ఇశ్రాయేలు యొక్క ఆరాధనను పరిపాలించు పూర్వ ప్రమాణమును కూడా స్థాపించును. ఈ వాక్య భాగము ఈ విధముగా పస్కా పండుగ (అధ్యా. 12; 13) కొరకు సూచనలు వలె ఉండును. ఈ సందర్భములో, ఈ అధ్యాయములో ఉన్నట్లు, ఒకే సందర్భమునకు సూచనలు ఇవ్వబడెను, కాని దేవుని ప్రజలుగా మిగిలిన ఇశ్రాయేలు యొక్క చరిత్ర అంతటికి అవి ధృవీకరించబడెను. ఈ నియమాలలో ఈ క్రిందవి స్థాపించబడెను:

1. యాజకులందరూ (కేవలం దాని ప్రారంభోత్సవం వద్దనున్న యాజకత్వమే కాకుండా) ఇవ్వబడిన విధానములో ప్రతిష్ఠించబడవలెను. దానికి తోడు, యుగమంతయు యాజకులు ఈ అధ్యాయములో సూచించబడిన పాత్రలో పనిచేయుట

కొనసాగించవలెను (29:9, 29).

2. మాటలాడబడిన అర్పణలయొక్క రకములు (పాపపరిహారార్థ బలి, దహన బలి, మరియు సమాధాన బలి) నిరంతరము అవసరమైన అర్పణల యొక్క రకములు మరింత వివరమైన సూచనలు ముందుగా గ్రహించబడెను (లేవీయ. 1-7 చూడుము).

3. అర్పింపబడిన రెండవ పొట్టేలు యొక్క భాగము యాజకులు తినుటకు అనుమతింపబడెననే వాస్తవము (29:32-34) ఒక నిరంతర గతమును స్థా పించును. నిజానికి, గుడారమునకు తేబడిన అర్పణల భాగము తినే హక్కు "సేవలందించినవారికి" జీతములోని భాగము. ఈ పద్ధతి, ఒక భాగములో, వారి జీవనమును వారు సంపాదించుకొను విధానము.

4. రెండు పొట్టేళ్లు ప్రతిదినము అర్పింపవలెను అని ఇవ్వబడిన సూచన ఇశ్రాయేలు యొక్క చరిత్ర అంతయు ధృవీకరించబడుటకు చేయబడెను. నిజానికి, గుడారము, మరియు గుడారము దాని స్థానములో నిలిచి యున్నంత కాలము, ఉదయము మరియు సాయంకాలము అర్పణలు అర్పించుట కొనసాగవలెను.

పూర్వపు ప్రమాణమును ఏర్పరుస్తునందున మరియు మిగిలిన ఇశ్రాయేలీయుల చరిత్ర పై వెలుగును ప్రసరిస్తున్నందున ఈ అధ్యాయం ముఖ్యమైనది కాదు. అలాగే క్రొత్త నిబంధనకు యేసు ప్రధాన యాజకుడు (హెబ్రీ. 8:1) మరియు క్రైస్తవులందరూ యాజకుల వలె సేవ చేయుటను బట్టి క్రైస్తవులందరికి ఇది కూడా ముఖ్యమైనది (1 పేతురు 2:5, 9).

## అన్వయము

### యాజకత్వము కొరకు ముందుగా కావలసినవి (అధ్యా. 29)

పాత నిబంధనను క్రొత్త నిబంధనతో పోల్చినప్పుడు మనము నేర్చుకొనే చాలా ప్రాముఖ్య వాస్తవాలలో ఒకటి, అప్పుడు యాజకత్వము ఉన్నట్లుగా, ఇప్పుడు యాజకత్వము ఉన్నది. కాని ఈ రోజు ఉన్న యాజకత్వము క్రైస్తవులందరినీ కలిగియుండును (1 పేతురు 2:9, 10). క్రొత్త నిబంధన "విశ్వాసులందరి యాజకత్వమును" బోధించును.

మనలను యాజకులుగా ఆలోచించుకొనుట ప్రశ్నకు దారితీయును: పాత నిబంధన క్రింద యాజకునిగా ఉండాలంటే ఏమి కావలెను? బహుశా ఇప్పుడు యాజకత్వమునకు అవసరమైనవే అదేవిధముగా అప్పటి అవసరతలు అయివుండవచ్చు. అందువలన, యాజకత్వమునకు కనీసావసరాలు నిర్గమకాండము 29లో చెప్పబడినట్లుగా మైర్యు క్రొత్త నిబంధనలో ప్రతిదాని యొక్క ప్రతిరూపమని మనము పరిగణిద్దాము.

*యాజకుడగుటకు, ఒక వ్యక్తి కడుగబడవలెను* (29:4). కడుగబడుట ఒక పెద్ద తొట్టిలో జరిగినది. తొట్టిలో కడుగబడుట బాప్తిస్మములో జరిగేదాని వలె ఉండును (అపొ. 22:16; ఎఫెసీ. 5:26; హెబ్రీ. 10:22). ఈ రోజు యాజకుడగుటకు, అనగా, ఒక

క్రైస్తవుడగుటకు, ఒకరు తప్పక నీటి బాప్తిస్మములో కడుగబడవలెను (ముంచబడవలెను) (అపొ. 2:38; మార్కు 16:16). కడుగబడనివాడు ఒక యాజకునిగా అర్హత పొందడు.

*ఒక యాజకునిగా పనిచేయుటకు, ఒక మనుష్యుడు యాజక వస్త్రములను ధరించవలెను* (29:5, 6). క్రైస్తవులు, ఎవరైతే యాజకులో, ప్రత్యేక వస్త్రములు కూడా ధరించాలి. మనము క్రైస్తవులమని ప్రకటించుట కొరకు ఒక ప్రత్యేక రకమైన యూనిఫారం ధరించనవసరం లేదు, క్రైస్తవ్యాన్ని ప్రకటించే కొందరు చేయునట్లు మనము చేయము. కాని, మనము తప్పక, ఒకరు వస్త్రమును ధరించినట్లు "క్రీస్తును ధరించాలి"; మరియు మనము బాప్తిస్మము పొందినప్పుడు క్రీస్తును ధరిస్తాము (గలతీ. 3:26, 27). మనము క్రైస్తవులమైన మారిన తరువాత, మనము దాని వలె జీవించాలి - మన లోకసంబంధమైన జీవితం యొక్క పాపపు వస్త్రములను తీసివేసి మరియు నీతియను నూతన వస్త్రములను ధరించాలి (కొలస్సి. 3:1-17). క్రీస్తును ధరించనివాడు ఒక యాజకునిగా అర్హత పొందడు.

*ఒక యాజకుడగుటకు, ఒక వ్యక్తి అభిషేకించబడవలెను* (29:7). ప్రతిష్ఠించి నియమించు కార్యములో అభిషేకము చాలా ప్రాముఖ్యమైనది; ఆ ఉద్దేశము కొరకు ప్రత్యేకముగా తైలము తయారు చేయబడవలెను మరియు అది వేరేదేని కొరకు ఉపయోగించకూడదు (నిర్గమ. 30:22-33). పౌలు, "మీతో కూడా క్రీస్తునందు నిలిచియుండునట్లుగా మమ్మును స్థిరపరచి అభిషేకించినవాడు దేవుడే. ఆయన మనకు ముద్రవేసి, మన హృదయములలో మనకు ఆత్మ అను సంచకరువును అనుగ్రహించియున్నాడు" (2 కొరింథీ. 1:21, 22). దేవుడు "మనలను స్థిరపరచి," "మనలను అభిషేకించి," "మనలను ముద్రవేసి," మరియు "మనకు ఆత్మ అనుగ్రహించియున్నాడు." మన అభిషేకము, అందువలన, మనము పరిశుద్ధాత్మను పొందుకొనుటలో కలిగియుండును. మనము క్రైస్తవులమైనప్పుడు దేవుడు మనకు పరిశుద్ధాత్మను ఇచ్చును (అపొ. 2:38; 5:32; గలతీ. 4:6). పరిశుద్ధాత్మను పొందనివాడు ఒక యాజకునిగా అర్హత పొందడు (రోమా. 8:9).

*ఒక యాజకుడగుటకు, ఒక వ్యక్తి రక్తముచే ప్రోక్షించబడాలి* (29:19-21). ఒక జంతువును వధించి మరియు ఆ రక్తమును బలిపీఠముపై, యాజకునిపై, మరియు యాజకుని యొక్క వస్త్రములను ప్రోక్షించవలెను. రక్తమును ప్రోక్షించుట రెండు విషయాలను సూచించును. (1) యాజకులు జంతువు వధింపబడక ముందు తమ చేతులను దానిపై ఉంచుట వలన, ఆ జంతువు మరణం ఒక పాపపరిహారార్థ బలిగా పనిచేయును. అది యాజకులకు అలాగే బదిలీ చేయబడును, వారి పాపము ఆ జంతువుకు మరియు వారి స్థానములో ఆ జంతువు మరణించెను. (2) ఆ రక్తము యాజకుల చెవి కొనలపై, బొట్టన వ్రేళ్లపై, మరియు పాదాలపై ప్రోక్షింపబడెను (నిర్గమ. 29:20), యాజకులు పూర్తిగా యెహోవాకు ప్రతిష్ఠితమైనట్లు సూచించును.

అదే విధముగా, మనము యాజకులు కాక మునుపు, ఒకరు మరణించవలెను. మన సొంత పాపముల కొరకు మనము చనిపోవుటకు బదులుగా, మన స్థానములో క్రీస్తు మరణించెను, మరియు ఆయన రక్తము కార్చుట వలన మనము

రక్షించబడినాము (హెబ్రీ. 9:22-28; ఎఫెసీ. 1:7). మనము నీటిలో కడుగబడినప్పుడే అదే సమయములో మన ఆత్మలకు రక్తము అన్వయించబడినది (రోమా. 6:3, 4; హెబ్రీ. 10:22). మనము రక్షించబడినప్పుడు, మనలను మనము పూర్ణముగా దేవునికి అర్పించుకొందుము. బాప్తిస్మము, మన పూర్తి మునుగుదల మరియు మనము లోబడగా మరియొకరు చేయును, అది మము మనలను దేవునికి పూర్తిగా సమర్పించుకొన్నామని సూచించుటను కలిగియుండును. క్రీస్తు రక్తముచే కడుగబడని ఎవడును కూడా ఒక యాజకుడు కాలేడు.

*ఒక యాజకునిగా పనిచేయుటకు, ఒక వ్యక్తి నిరంతరము అర్పణలు అర్పింపవలెను* (29:22-46). అర్పణలు యాజకత్వము యొక్క ప్రతిష్ఠతను, మరియు అప్పుడు బలిని అర్పించుట యాజకులకు నిరంతర బాధ్యతగా ఉండును. అదే మార్గములో, క్రీస్తు యొక్క బలి వలన మనము యాజకులపై, మరియు మనము దేవునికి అర్పణలు అర్పించుట కొనసాగించాలి. ఆ అర్పణలలో, మన శరీరములతో మనము సేవను అర్పించి (రోమా. 12:1, 2), మన పెదవులతో స్తుతిని, మరియు ఉపకారము చేయుచు అర్పించెదము (హెబ్రీ. 13:15, 16). ఒకడు దేవునికి నిరంతరం అర్పణలు అర్పిస్తేనే తప్పఎవడును ఒక యాజకుని వలె అంగీకారముగా పనిచేయలేడు.

*ముగింపు.* అప్పుడు ఒక యాజకుడగు పద్ధతి మరియు ఇప్పుడు యాజకుడగు ప్రక్రియలో రెండు విధములుగా వ్యత్యాసం చూపును. (1) ధర్మశాస్త్రము క్రింద, యాజకులు ఒక శారీరిక జన్మ ద్వారా యాజకులుగా అర్హత పొందును, మరియు (2) యాజకత్వము లేవీ వంశీయుల పురుషులకే పరిమితము. ఈ రోజు, (1) మనము ఒక ఆత్మీయ జన్మ, తిరిగి జన్మించుట చేత యాజకత్వమునకు అర్హత పొందుదుము (యోహాను 3:3, 5), మరియు (2) ఎవరైనా - పురుషుడు లేక స్త్రీ, ఏ వంశము లేక భాష లేక దేశము లేక జాతి లేక స్థలము అయినా - యాజకత్వమునకు అర్హత పొందును. దేవుని యొక్క గృహములో యాజకులగుటకు లేక కాకపోవుట నీ ఇష్టము. అది నీ ఎంపిక.

## అహరోను ఒక రకముగా క్రీస్తు (అధ్యా. 29)

ఇశ్రాయేలు యొక్క మొదటి ప్రధాన యాజకుడు, ఆహరోనుకు, మరియు సంఘముపై మన గొప్ప ప్రధాన యాజకుడు, యేసు క్రీస్తుకు మధ్య అనేక సారూప్యతలు ఉండెను. ఆ రెండింటిలో ఉన్నవి: (1) పిలువబడిన (నిర్గమ. 29:4; యోహాను 10:18; హెబ్రీ. 5:4-6); (2) కడుగబడిన (నిర్గమ. 29:44; మత్తయి 3:13-16); (3) ధరించుకొనిన (నిర్గమ. 29:5, 6; యెషయా 63:1, 2; ప్రకటన 1:13); (4) అభిషేకించబడిన (నిర్గమ. 29:7; అపో. 10:38; హెబ్రీ. 1:9); (5) శాశ్వత యాజకులు (నిర్గమ. 29:9; హెబ్రీ. 7:16, 17).[14]

అహరోనుకు క్రీస్తుకు మధ్య అనేక వ్యత్యాసాలు కూడా ఉన్నాయి: (1) అహరోను తన సొంత పాపములకు అర్పణ చేయగా, క్రీస్తుకు అవసరం లేదు (నిర్గమ. 29:10, 15, 16; హెబ్రీ. 7:26-28). (2) అహరోను మరణించినా, క్రీస్తు ఎన్నటికి మరణించడు (నిర్గమ. 29:29; హెబ్రీ. 7:23, 24). (3) క్రీస్తు తన అర్పణను ప్రతిదినము

చేయనవసరం లేదు, కాని అహరోను చేయవలెను (నిర్గమ. 29:38, 39; హెబ్రీ. 10:11, 12).[15]

## ప్రతిష్ఠితము చేయబడిన చెవులు, చేతులు, మరియు పాదములు (29:20)

యాజకులుగా వారు ప్రతిష్ఠితమగు భాగములో, అహరోను మరియు అతని కుమారులు వారి చెవులపై, బొట్టన వ్రేళ్లపై, మరియు కాళ్ల బొట్టన వ్రేళ్లపై, దేవునికి వారి సంపూర్ణ అర్పణను సూచిస్తూ ప్రోక్షించబడాలి. అదే విధముగా, ఈ రోజు దేవుని యొక్క యాజకులుగా, మనము సంపూర్ణముగా దేవునికి అర్పించుకొనవలసిన అవసరం ఉంది. మనము మన చెవులను ఆయన వాక్యమునకు, మన చేతులను ఆయన పని చేయుటకు, మరియు మన పాదములను ఆయన మార్గములో వెళ్లుటకు - మరి ముఖ్యముగా ఎక్కడకికైతే ఆయన మనలను వెళ్లాలని కోరునో ఆకలిగొన్న వారిని పోషించుటకు మరియు నశించు చున్నవారికి బోధించుటకు మనము అర్పించుకొనవలెను.

## బలిపీఠం నుండి భుజించుట మరియు బోధకు జీతము పొందుట (29:28; 1 కొరింథీ. 9:13, 14)

బలిపీఠంపై అర్పింపబడిన అర్పణలను యాజకులు తినుటకు అనుమతించబడెను; ఈ అధికారము, భాగములో, వారు వారి జీవనము చేసికొనేవారు. పౌలు బోధకులు చెల్లింపబడుట వారి హక్కు అని నిరూపించుటకు వారి ఉదాహరణను వాడెను (1 కొరింథీ. 9:13). అందువలన ఈ రోజు, పౌలు చెప్పినట్లుగా, "ఆలాగున సువార్త ప్రచురించువారు సువార్త వలన జీవింపవలెనని ప్రభువు నియమించియున్నాడు" (1 కొరింథీ. 9:14).

## యెహోవాను కలిసికొనుట - ఎక్కడ? (29:43)

యెహోవా ఇశ్రాయేలీయులను ఆయన గుడారములో కలిసికొందునని (29:43) మరియు అక్కడ ఆయన వారి మధ్య నివాసము చేసెదనని చెప్పెను (29:43, 45). ఈ రోజు క్రైస్తవులు దేవునిని ఎక్కడ కలిసికొనును? ఒక విషయము కొరకు, మనము ఆయనతో సంఘములో కలిసికొందుము. ఇది ఆయన సంఘము; ఆయన ఎల్లప్పుడు అక్కడ ఉండును; ఆయనలో ఉండుటకు, మనము సంఘములో తప్పక ఉండాలి. మరియొక దాని కొరకు, కూడికలో ఆయనను మనము కలిసికొందుము (మత్తయి 18:20). కాని, మూడవది, మనము ఆయనను ఏ సమయమందైన లేక ఏ స్థలమందైనా కలిసికొనవచ్చు; యెహోవాను కలుసుకొనుటకు ఏదైనా ప్రత్యేకముగా మనము వెళ్లనవసరం లేదు (యోహాను 4:21-24 చూడుము). ఒకవేళ నీవు సంఘములో ఉంటె, యెహోవాలో నీవున్నావు మరియు యెహోవా నీలో ఉన్నాడు. అందువలన, ఒకవేళ నీవు క్రైస్తవునివైతే, క్రీస్తుతో ఎల్లప్పుడు నీకు ప్రవేశము ఉన్నది.

సూచనలు

[1]R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 203. [2]ప్రతిష్ఠిత వేదుకక్లుప్త వివరణకు నిర్గమకాండము 40:9-16 కూడా చూడుము. [3]ఈ నేపథ్య పదబంధము నిర్గమకాండము 39లో ఏడు సార్లు (వచనములు 1, 5, 7, 21, 26, 29, 31), మరియు నిర్గమకాండము 40లో ఏడుసార్లు కనబడును (వచనములు 19, 21, 23, 25, 27, 29, 32). ఈ పాదము ముందుగా లేవీకాండము 8లో వాడబడెను (వచనములు 9, 13). [4]W. H. Gispen, *Exodus*, trans. Ed van der Maas, Bible Student's Commentary (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1982), 275. [5]William Sanford LaSor, David Allan Hubbard, and Frederic William Bush, *Old Testament Survey: The Message, Form, and Background of the Old Testament* నందు ఒక "అపరాధ" లేక "అపరాధ పరిహారార్థ" బలి ఉండెను. "లేవీకాండము నందు అర్పణలు" అనేఒక పటములో వివిధ అర్పణలు వివరించబడెను. (William Sanford LaSor, David Allan Hubbard, and Frederic William Bush, *Old Testament Survey: The Message, Form, and Background of the Old Testament* [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982], 154-55.) [6]Ibid. [7]Note on Exodus 29:24, Bruce M. Metzger and Roland E. Murphy, eds., *The New Oxford Annotated Bible with the Apocrypha*, rev. and enl. (New York: Oxford University Press, 1991), 108. [8]David P. Wright, "heave offering," in *Harper's Bible Dictionary*, ed. Paul J. Achtemeier (San Francisco: Harper & Row, 1985), 378. [9]Ibid. [10]Cole, 202-3.

[11]Ibid., 204-5. [12]Ibid., 205. [13]Umberto Cassuto, *A Commentary on the Book of Exodus*, trans. Israel Abrahams (Jerusalem: Magnes Press, 1997), 389. [14]Wilbur Fields, *Exploring Exodus*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1976), 652. [15]Ibid.